PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 80 | 03 శుక్రవారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## ఏపీ నుంచి అమలులోకి

# వీబీ జీ రామ్ జీ పథకం

- రైల్వేకోడూరు నుంచి పథకం ప్రారంభించిన కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎం
- వీబీజీ రామ్ జీ తో రాష్ట్రాలకు రూ.7.5 లక్షల కోట్ల కేంద్ర నిధులు
- ప్రతీ గ్రామ పంచాయితీకి ఏడాదికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు
- వీబీ జీ రామ్ జీ పోర్టల్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- వీబీ జీ రామ్ జీ పథకం భారం కాదు బాధ్యతన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద తోతాపురి మామిడి కొనుగోళ్లకు కేంద్ర మంత్రి హామీ
- పీఎం ఆవాస్ యోజన, పీఎం గ్రామీణ్
- సడక్ యోజన కింద రూ.422 కోట్ల నిధుల పత్రం అందజేత

ప్రజా సీమ ; తిరుపతి.

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ చట్టం ఆంధ్రప్రదేశ్ వేదికగా జాతీయ స్థాయిలో అమలులోకి వచ్చింది. తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియో జకవర్గం పరిధిలోని ముక్కావారిపల్లెలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి వర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఫారం పాండ్ కు శంకుస్థాపన చేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిం చారు. వీబీ జీ రాం జీ చట్టంలో గ్రామీణాభివృద్ధి, గ్రామీణ ప్రజల అభివృద్ధితోపాటు రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ ఉంటుందని తెలిసేలా ఈ పంట కుంట తవ్వకం పనులకు శ్రీకారం చుట్టారు. పంచాయతీపాలనలో ఆంధ్రప్రదేశ్ అద్భుత విజయాలుఅనంతరం వీబీ జీ రాం జీ పథకం కింద కలప ఉత్పత్తి చేసే టేకు, మద్ది, వేప, యూకలిప్టస్ తదితర 10 రకాల



మొక్కలను శివరాజ్ సింగ్ చౌహాన్ గారు, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా నాటారు.

మిగతా 2లో...

50 వేల మందితో సభా ప్రాంగణం

## కిక్కిరిసిపోయింది

సత్తా చాటుకున్న ముక్కా రూపానందరెడ్డి,



ప్రజా సీమ : కోడూరు

నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని ముక్కావారిపల్లి పరిధిలో గురువారం ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రివర్యులు ప్రారంబించిన విబిజీ రాంజీ పథకం జాతీయ స్థాయిలో లాంఛనంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ జనసమీకరణతో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, తనయులు సాయివిశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి.

మిగతా 2లో...

## మైనారిటీ సంక్షేమం,సాధికారత, న్యాయపాలనలో చారిత్రాత్మక పురోగతి

- లా, న్యాయ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి నస్యం మహమ్మద్ ఫరూక్

అమరావతి, జూలై 2 ప్రజా సీమ :



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047" లక్ష్య సాధన దిశగా సంక్షేమం, సామాజిక న్యాయం, మైనారిటీల సాధికారత, పారదర్శక న్యాయ పాలనకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి నస్యం మహమ్మద్ ఫరూక్ తెలిపారు.గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గత రెండేళ్లలో మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, హజ్ సేవలు, డిజిటల్ పరిపాలన, న్యాయ సంస్కరణలు, కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, ఈ-కోర్టుల విస్తరణ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు.

మిగతా 2లో...

## ఎపి భవిష్యత్‌ను నాశనం చేయడమే జగన్ లక్ష్యం

అప్పడు మూడు రాజధానులు...ఇప్పడు మావిగన్

మతితప్పి మాట్లాడుతున్న జగన్: సోమిరెడ్డి ఆగ్రహం

అమరావతి,జూలై 2 ప్రజా సీమ :



ఏపీ భవిష్యత్తు నాశనం కావాలని జగన్ కంటకణం కట్టుకున్నారని, అందుకే మావిగన్ అంటున్నారంటూ టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌కు మానవత్వం లేదన్నారు. ఇది విజనరీ, మెంటల్ కేసుకు మధ్య పోటీ అంటూ దుయ్యబట్టారు.

మిగతా 2లో...

## మావిగన్ అంటే ఇక సున్నాకే పరిమితం

జగన్‌ను హెచ్చరించిన మంత్రి గొట్టిపాటి



అమరావతి,జూలై 2 ప్రజా సీమ :

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానుల పేరుతో ఎన్నికలకు వెళ్తే వైసీపీకి 11 సీట్లు వచ్చాయని.. ఇప్పుడు మావిగన్ అనే పిచ్చిచేష్టలతో ఎన్నికలకు వెళ్తే సున్నాకే పరిమితం అవుతారంటూ వ్యాఖ్యానించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మంత్రి పాల్గొ?న్నారు. అనంతరం మాట్లాడుతూ.. జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలనే లక్ష్యంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

మిగతా 2లో...

## గ్రామీణాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలుపుతాం

- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర సహకారం అపూర్వం
- దేశంలోనే నిధులు కేటాయింపులు ఆంధ్రప్రదేశ్ కు మూడో స్థానం
- గత ప్రభుత్వ హయాంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని మొదటి స్థానాన్ని తీసుకొచ్చాం
- 125 రోజులకు పని దినాలు పెంచడం ద్వారా గ్రామీణులకు ఉపాధి భరోసా
- అడిగిన వెంటనే కేంద్రాన్ని రాష్ట్రంలో ప్రారంభించడానికి అంగీకరించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి కృతజ్ఞతలు
- వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గర్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ (వీబీ జీ రాంజీ) పథకం ప్రారంభోత్సవం అనంతరం ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్




ప్రజా సీమ : తిరుపతి, కలెక్టరేట్.

భవిష్యత్తు భారతదేశం కేవలం నగరాల అభివృద్ధిలోనే లేదు.. సంపన్నమైన, సమ్మిళిత అభివృద్ధి కలిగిన గ్రామాల్లో ఉంది. గ్రామీణ భారతానికి కొత్త శక్తినిచ్చేలా "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ" (వీబీజీరాంజీ) పథకం నూతనంగా సేవలు అందించ నుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, భవిష్యత్తుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎనలేనిది.

మిగతా 2లో...

## కూటమి ప్రభుత్వ విజయపథంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకం

- ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం

- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



02



02

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి లోకేశ్

బ్రహ్మం చౌదరి, గౌతమిల నిశ్చితార్థానికి హాజరు

మిగతా 2లో

## ఏపీకి నేను మేనమామ

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

సీఎం చంద్రబాబుతో కలిసి వీబీ జీ రామ్ జీ పథకం ప్రారంభించిన అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలోని గ్రామాలను అభివృద్ధి చేసేందుకే వీబీజీ రామ్ జీ కింద రూ.7.5 లక్షల కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించామని అన్నారు. ఈ 9 నెలల కాలానికి ఈ పథకం కింద ఏపీకి కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు విడుదల చేస్తామని అన్నారు. స్వయంగా గ్రామ సభలే పంచాయితీలో పనుల్ని నిర్దేశించుకుంటాయని తెలిపారు. తనను మధ్యప్రదేశ్ లో అంతా మామాజీ అని పిలుస్తారని.. ఇప్పుడు ఏపీకి కూడా తాను మేనమామనే అయ్యానని మంత్రి వ్యాఖ్యానించారు. ఏ మేనమామ ఖాళీ చేతులతో రాడని.. ఏపీకి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 74,212 పక్కా ఇళ్లు, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే రోడ్ల నిర్మాణానికి రూ.422 కోట్ల నిధులు ఇవ్వనున్నట్టు తెలిపారు.దీనికి సంబంధించిన పత్రాలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎంలకు ఆయన అందజేశారు.

ప్రజాసీమ

# ఏపీ నుంచి అమలులోకి వీబీ జీ రామ్ జీ పథకం

మొదటిపేజీ తరువాయి

పచ్చదనం పెంపుతో పర్యావరణ పరిరక్షణతోపాటు పంచాయతీల ఆదాయం పెంచేందుకు పవన్ కళ్యాణ్ రూపొందించిన ప్రత్యేక కార్యాచరణలో కలప ఉత్పత్తి, వుడ్ బ్యాంకుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రివర్యులకు తెలియజేశారు.అనంతరం సభా ప్రాంగణానికి సమీపంలో ఏర్పాటు చేసిన మ్యాజిక్ డ్రెయిన్ నమూనాను చూపించి ఆ కాన్సెప్ట్ ను శివరాజ్ సింగ్ చౌహాన్ కి వివరించారు. మురుగునీటి నిర్వహణలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన వినూత్న ఆవిష్కరణ అయిన ఈ మ్యాజిక్ డ్రెయిన్ మొత్తం మూడు లేయర్లలో నిర్మాణాన్ని ప్రదర్శించారు. మ్యాజిక్ డ్రెయిన్లలో ఎర్త్ వర్క్, మొదటి లేయర్ లో 30 సెంటీమీటర్ల మందంతో వేసిన 100 ఎంఎం కంకర, రెండో లేయర్ లో వేసిన 40 ఎంఎం కంకర, మూడో లేయర్ లో వేసిన 20 ఎంఎం కంకరతో నింపనున్నట్టు తెలిపారు. మ్యాజిక్ డ్రెయిన్ పని తీరుని వివరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాధించిన విజయాల సమాహారంతో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని తిలకించారు. మోడల్ పంచాయతీలు, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పంచాయతీలు, జియో ట్యాగింగ్ వంటి పారదర్శక విధానాలతో సాధించిన ప్రగతిని అతిధులంతా వీక్షించారు. అనంతరం వేదిక మీద ఏర్పాటు చేసిన వీబీ జీ రాంజీ శిలాఫలకాన్ని శివరాజ్ సింగ్ చౌహాన్ గారు ఆవిష్కరించారు. లబ్దిదారులైన ఉపాధి శ్రామికులకు వీబీ జీ రాం జీ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఓపీఈడీ బుక్ లెట్ ను ఆవిష్కరించారు. పోర్టల్ ను శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, సమాచార ప్రసార, గ్రామీణాభివృద్ధి శాఖల సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్, కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి రోహిత్ కన్సాల్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# గ్రామీణాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలుపుతాం

మొదటిపేజీ తరువాయి

దేశంలో వి బి జి రామ్ జి నిధుల కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం తృతీయ స్థానం కల్పించడం కేంద్రం అందిస్తున్న సహకారానికి మచ్చుతునక అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలో మొదలుపెట్టబోతున్న వి బి జి రామ్ జి పథకాన్ని గురువారం రైల్వే కోడూరు నియోజకవర్గం, ముక్కావారి పల్లెలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు శ్రీ శివరాజ్ సింగ్ చౌహన్, ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, కేంద్ర సహాయ మంత్రులు డా. పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ సమక్షంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "జాతీయస్థాయి కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గం వేదిక కావడం ఆనందంగా ఉంది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో శివరాజ్ సింగ్ చౌహన్ ని పథకాన్ని ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించాలని కోరిన వెంటనే ఒప్పుకున్నారు. రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో గ్రామీణ భారతం కొత్తదశలోకి ప్రయాణించాలని, 2047 వికసిత్ భారత్ లో భారత దేశ గ్రామాలు అభివృద్ధితో కళకళలాడాలని కోరుకుంటున్నాను. నిజమైన సిరిసంపదలకు గ్రామీణ భారతదేశ మూలం కావాలని ఆకాంక్షిస్తున్నాను. గ్రామీణ భారత భవిష్యత్తుకు మిషన్ గా వీబీజీరాంజీ పథకం ఉపయోగపడుతుంది. గతంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా తెచ్చిన మార్పులు గ్రామాలకు ఆర్థిక ఊతం ఇస్తాయి. శ్రామికుల పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం ద్వారా అదనంగా 25 రోజులు ఉపాధి భరోసా లభిస్తుంది. దీని ద్వారా పల్లెల్లో ఆర్థిక వృద్ధి పెరుగుతుంది. పంటల సాగు సమయంలో రైతులకు కూలీల కొరత లేకుండా 60 రోజులపాటు పథకానికి విరామం ఇవ్వడం ద్వారా రైతులకు కూడా మేలు జరుగుతుంది. వి బి జి రాంజీ పథకంలో 2026- 27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ. 7,700 కోట్లను కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కలుపుకొంటే రూ. 12,845 కోట్లను పథకానికి ఖర్చు చేయనున్నాం. ఇది భారతదేశంలోనే మూడవ అతిపెద్ద కేటాయింపు అని చెప్పొచ్చు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని గ్రామాలకు సరికొత్త అభివృద్ధి అందుతుంది. ఆర్థికంగానూ గ్రామీణ ప్రాంతాల్లో శ్రామికులకు మేలు చేకూరుతుంది.

### రెండేళ్లలో గ్రామీణాభివృద్ధికి కొత్త బాటలు

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అంతే వేగంగా గ్రామీణ అభివృద్ధికి బాటలు వేసింది. గత రెండేళ్లలో ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకొని రూ. 16,695 కోట్లను వెచ్చించి ఎన్నో అద్భుతమైన ప్రజా ఉపయోగ పనులు చేశాం. పల్లె పండుగ ఒకటి, రెండు దశలలో భాగంగా 7 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 పశువుల నీటి తొట్టెలు, అడవి తల్లి బాట పథకంలో భాగంగా 1,373 గిరిజన గ్రామాల్లో రహదారుల నిర్మాణం, 1.66 లక్షల ఉద్యాన వన పంటల సాగు, 55 కోట్ల, 40 లక్షల పని దినాలను కల్పించాం. స్వచ్ఛ రథాల ద్వారా రగ్రామీణ ఆంధ్రప్రదేశ్లో పారిశుధ్యం మెరుగుదలకు చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన మ్యాజిక్ డ్రెయిన్లు జాతీయస్థాయిలో రోల్ మోడల్ అయ్యాయి. మ్యాజిక్ డ్రెన్ ల వల్ల గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలైంది. 2026–27 ఆర్థిక సంవత్సరంలో కూడా రైతులకు అనువుగా ఉండేలా పదివేల కిలోమీటర్ల డొంక రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నాం. 15వేల కిలోమీటర్ల సీసీ, బీటీ రోడ్లు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం. 500 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మాణం చేస్తాం.

### ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలిపాం

రైల్వే కోడూరు నియోజకవర్గం మైసూరవారిపల్లెలో గ్రామ సభ నిర్వహించిన రోజే ఒకేసారి రాష్ట్రమంతటా 13,326 గ్రామపంచాయతీలకు గ్రామ సభలు నిర్వహించి గ్రామస్తులకు ఏం కావాలో వారి దగ్గర నుంచి తీర్మానాలు చేయించి పనులు చేశాం. గ్రామీణ పాలనలో ఆదర్శంగా నిలుస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంలో 24వ స్థానంలో అట్టడుగున ఉన్న రాష్ట్రాన్ని 1వ స్థానానికి తీసుకువచ్చేలా పనిచేశాం. 2025లో జాతీయ పురస్కారాలను సాధించడంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచింది. అభివృద్ధి అంటే కేవలం పనులు చేయడమే కాదు ఆ పనులు చేసే శ్రామికుల జీవనానికి కూడా భరోసా అందించే కార్యక్రమం కావాలి. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, సురక్ష బీమా యోజన ద్వారా శ్రామికులకు రూ. 4 లక్షల బీమా సౌకర్యాన్ని రూ. 6 లక్షలకు పెంచాం. అభివృద్ధిలో భారతదేశంలో వెలిగిపోవాలి.. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందుకు వెళ్లాలి... అభివృద్ధిలో ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించాలి అనే లక్ష్యంతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో వినూత్న మార్పులతో ముందుకు వెళ్తున్నాం. దీనికి కేంద్ర ప్రభుత్వం








పూర్తిగా సహకరిస్తుంది. 2047 వికసిత్ భారత్ మిషన్ స్ఫూర్తిని ఆంధ్రప్రదేశ్ పూర్తిగా అందుకుంటుంది. గౌరవ ప్రధాని శ్రీ మోదీ గారు కలలు కన్న సరికొత్త భారతంలో ఆంధ్రప్రదేశ్ తన పనితీరుతో మొదటి స్థానంలో నిలిచేలా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వీబీజీరాంజీ పథకాన్ని స్ఫూర్తివంతంగా రాష్ట్రంలో అమలు చేస్తాం" అన్నారు.

# 50 వేల మందితో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది

మొదటిపేజీ తరువాయి



సత్తా చాటుకున్నారు.తన కోడూరు నియోజకవర్గంలో వారు ప్రతిష్టాత్మకంగా తీసుకుని జనసమీకరణ కోసం పది రోజుల పాటు అహర్నిశలు శ్రమించి ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.ముక్కా రూపానందరెడ్డి అనుచర వర్గం కూడ శ్రమించారు.50 వేల మందితో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ముఖ్యమంత్రి ముక్కా రూపానందరెడ్డి ని,ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను వేదిక పైకి పిలవడంతో వారు వేదిక పైకి వచ్చి రెండు చేతులు జోడించి నమస్కారం చేసినప్పుడు అభిమానుల నుంచి ఈలలు, చప్పట్లు కొట్టి అబిమానాన్ని చాటుకున్నారు.తన ప్రసంగాలకు జనాల నుంచి అనూహ్య స్పందన రావడం బహిరంగ సభ విజయవంతం కావడంతో రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి, ఎమ్మెల్యే,యువ నాయకులు ముక్కా సాయివిశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి ఉల్లాసంగా కనిపించారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్ సభ సక్సెస్ కావడంతో కూటమి వర్గాలలో ఉత్సాహం పెల్లుబికింది. అనుకున్నది సాధించారని చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ముక్కా రూపానందరెడ్డి ని భుజం తట్టి అభినందించారు.ఆరాచక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై చంద్రబాబు,పవన్ కళ్యాణ్ విమర్శలు చేయడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున చప్పట్లతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.అనూహ్య సంఖ్యలో హాజరైన జనాలను అదుపు చేయడం వాలంటీర్లకు, పోలీసులకు సాధ్యం కాలేదు.





మొదటిపేజీ తరువాయి

# మావిగన్ అంటే ఇక సున్నాకే పరిమితం

మూడు రాజధానుల పేరుతో ఒక్క ఇటుక కూడా పెట్టకుండా.. రూ.450 కోట్లు ఖర్చుపెట్టి తన కోసం ప్యాలెస్ నిర్మించుకున్నారని ఆరోపించారు. అమరావతి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగు తున్నాయని చూసి ఓర్చుకోలేక జగన్ విషం కక్కారని మంత్రి వ్యాఖ్యానించారు. అమరావతిపై తనకు ఎటువంటి వ్యతిరేకతలేదని.. 33000 ఎకరాలు కావాలని చెప్పిన వ్యక్తి జగన్ అని గుర్తుచేశారు. అమరావతి లోనే ఇల్లు కట్టుకున్నానని ఆనాడు ప్రజల్ని నమ్మించారన్నారు. అందుకే ప్రజలు నీకు బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ఆంధప్రదేశ్లో పెట్టుబడులు సాధించేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలూ కష్టపడుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి లోకేశ్ బ్రహ్మం చౌదరి, గౌతమిల నిశ్చితార్థానికి హాజరు

**తిరుమల,జూలై 2 ప్రజా సీమ :**

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అనంతరం తిరుపతిలోని భూపాల్ హౌసింగ్ కాలనీలో తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ కే. గౌతమి శ్వేత నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీ కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, కే. గౌతమి శ్వేతలను మంత్రి లోకేశ్ ఆశీర్వదించారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్న ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ సమక్షంలో నాదెండ్ల బ్రహ్మం చౌదరి, గౌతమి శ్వేతలు ఉంగరాలు మార్చుకుని నిశ్చితార్థ వేడుకను నిర్వహించారు.

మొదటిపేజీ తరువాయి

# మైనారిటీ సంక్షేమం,సాధికారత, న్యాయపాలనలో చారిత్రాత్మక పురోగతి

2026–27లో కూడా మైనారిటీల సాధికారత, సమాన న్యాయం, నాణ్యమైన న్యాయపాలన, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు మరింత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పౌరుడికి న్యాయం, ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, 'స్వర్ణాంధ్రప్రదేశ్?2047' విజన్ సాధనలో ఇదే దిశగా ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. 2024–25 నుండి 2026–27 వరకు మైనారిటీల సంక్షేమ శాఖకు రూ.16,147.23 కోట్ల బడ్జెట్ కేటాయించగా, గత రెండేళ్లలో రూ.9,759.70 కోట్లు వ్యయం చేయబడిందని మంత్రి తెలిపారు. ఇందులో మైనారిటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకు రూ.4,850.91 కోట్లు నేరుగా ఖర్చు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా మైనారిటీ వర్గాలకు విస్తృత స్థాయిలో ప్రయోజనం చేకూరిందన్నారు. ఔఖీ భరోసా పెన్షన్ ద్వారా 3.38 లక్షల మందికి రూ.3,668.74 కోట్లు, తల్లికి వందనం కింద 92,105 కుటుంబాలకు రూ.138 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్స్ ద్వారా 67,852 మంది విద్యార్థులకు రూ.165 కోట్లు, దీపం–2 పథకం ద్వారా 12.66 లక్షల కుటుంబాలకు రూ.221.36 కోట్లు అందించడం జరిగిందని మంత్రి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ఎపి భవిష్యత్‌ను నాశనం చేయడమే జగన్ లక్ష్యం

మొదట 'అమరావతి' తర్వాత 'మూడు రాజధానులు' ఇప్పుడు 'మావిగన్' అంటూ జగన్ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తీరు అందరికీ తెలుసన్నారు. అమరావతి, మావిగన్‌కు పోటీ అని వైసీపీ అధినేత అంటున్నారని మండిపడ్డారు. జగన్ ఏం చెబుతున్నారో ఆయనకే అర్థంకాని పరిస్థితి ఉందని ఎమ్మెల్యే అన్నారు. అమరావతిలో వేల కోట్ల పెట్టుబడులు వస్తుంటే... జగన్‌కు మాత్రం విధ్వంస రాజకీయాలే కనిపిస్తున్నాయని మండిపడ్డారు. లోక్‌సభలో అన్ని పార్టీలు అమరావతికి మద్దతు ఇస్తున్నామని చెబితే.. ఒక్క వైసీపీ నేతలు మాత్రం బాయ్‌కాట్ చేసి బయటకు వెళ్లారని విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో 3 రాజధానులంటూ వెళ్తే 11 సీట్లు వచ్చాయని తెలిపారు. రేపు మావిగన్ పేరుతో వెళ్తే ఒకటో, రెండో సీట్లు వస్తాయన్నారు. జగన్‌కు ఏం కావాలో తెలియట్లేదని.. జేబులో గన్, చేతిలో గొడ్డలి కావాలేమో అంటూ వ్యాఖ్యానించారు. రైతుల త్యాగాలతో నిర్మితమైన రాజధానిపై కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని సోమిరెడ్డి ఆరోపించారు. గత ఐదేళ్లు అమరావతి నుంచే పాలన చేసిన జగన్ ఇప్పుడు అదే రాజధానిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. రూ.57,821 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్న అమరావతిని అడ్డుకోవడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడులు తెస్తుంటే... జగన్ పెట్టుబడిదారులను భయపెట్టే రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాష్ట్ర భవిష్యత్తు.. దాన్ని అడ్డుకునే రాజకీయాలకు ప్రజలే ఫుల్‌స్టాప్ పెడతారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కూటమి ప్రభుత్వ విజయపథంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకం

**దెందులూరు,జూలై 2 ప్రజా సీమ :**

కూటమి ప్రభుత్వ విజయపథంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని, అలాంటి ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్. గత గొడ్డలి పార్టీ దుర్మార్గపు పాలనను తరిమికొట్టడంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని చెప్పుకొచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో పెండింగ్ ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, 12వ పీఆర్సీ, 4 డీఏల విడుదల, సరెండర్ లీవ్స్ బకాయిల పరిష్కారంపై ఏలూరు జిల్లా జేఏసీ నేతల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి వినతిపత్రం అందించారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్నో ఉన్నా కూడా రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ దిశగా కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణం, కూటమి ప్రభుత్వ ప్రజారంజక పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు అత్యంత కీలకమైన భాగస్వాములని ప్రశంసించారు. గురువారం దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో నిత్య ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. గత వైసిపి ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఉద్యోగులు, పోలీసులు మరియు ఉపాధ్యాయుల సరెండర్ లీవ్స్ బకాయిలను చెల్లించేలా చూడాలని, ఉద్యోగుల హెల్త్ కార్డుల క్రమబద్ధీకరణతో పాటు పలు సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం అండగా నిలవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి విజ్ఞప్తి చేశారు. వినతి పత్రంలో పేర్కొన్న పీఆర్సీ, డీఏలు, సరెండర్ లీవ్స్ బకాయిలు మరియు హెల్త్ కార్డుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి సత్వర పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రజాసీమ

# గ్రామీణాభివృద్ధి పనులకు విబీజీ రామ్‌జీ పథకంతో ఊతం

**- కాలువల పునరుద్ధరణతో రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం- అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి**





**మదనపల్లె (ప్రజా సీమ) :**

గ్రామీణ ప్రాంతాల్లో సహజ వనరుల అభివృద్ధి,రైతులకు సాగునీటి సౌకర్యాల కల్పన,ఉపాధి హామీ పనులను మరింత విస్తృతంగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన విబీజీ రామ్‌జీ కార్యక్రమంలో భాగంగా పీలేరు నియోజకవర్గంలోని వాయల్పాడు మండలం,తాటిగుంటపల్లి వద్ద నిర్వహించిన సప్లై ఛానల్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం బహుదా నది నీరు వృధా కాకుండా తాటిచెరువుకు మళ్లింపు కటువ కాలువ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పనుల పురోగతి,నాణ్యత,ఉపాధి హామీ కూలీల భాగస్వామ్యంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,ఈ కాలువ పనులు జూన్ 8,2026న ప్రారంభమయ్యాయి.ఈ పనులకు మొత్తం రూ.3,09,509 అంచనా వ్యయం కాగా,మొత్తం 1,500 మీటర్ల పొడవులో చేపడుతున్న పనుల్లో ఇప్పటికే 800 మీటర్ల మేర పూర్తి కాగా,మిగిలిన 700 మీటర్ల పనులను నేడు ప్రారంభమైన విబీజీ రామ్‌జీ కార్యక్రమం ద్వారా పూర్తి చేయనున్నారు.ఈ పనుల ద్వారా సుమారు 1,000 మానవ దినాలు కల్పించబడనున్నాయి. కాలువ పునరుద్ధరణ పూర్తయి నీటి ప్రవాహం అందుబాటులోకి వస్తే సుమారు 300 ఎకరాల వ్యవసాయ భూమికి సాగునీరు అందడంతోపాటు 130 మంది రైతులు,98 బోరు బావులు ప్రత్యక్షంగా ప్రయోజనం పొందను న్నాయని అధికారులు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పథకం అమలుపై గ్రామస్తులతో మాట్లాడారు.వ్యవసాయ సీజన్‌లో రైతులకు కూలీల అవసరం ఎక్కువగా ఉండే నేపథ్యంలో ప్రతి సంవత్సరం పంటల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రెండు నెలల పాటు ఉపాధి హామీ పనులకు విరామం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఆ సమయంలో కూలీలు వ్యవసాయ పనులకు వెళ్లే అవకాశం ఉంటుందని,మిగిలిన 125 రోజులపాటు ఉపాధి హామీ పనులు కొనసాగుతాయని వివరించారు.ఈ విధానం రైతులు, వ్యవసాయ కూలీలు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పనుల అమలు, కార్మికుల భాగస్వామ్యం,పనిదినాల నమోదు,వేతనాల చెల్లింపు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. గ్రామంలో నాలుగు ఉపాధి హామీ బృందాలు పనిచేస్తున్నాయని, అన్ని బృందాల్లో కార్మికులు చురుకుగా పాల్గొంటున్నారని సిబ్బంది తెలిపారు.పనుల కొలతలు పారదర్శకంగా నమోదు చేస్తున్నారా,వేతనాల్లో ఎలాంటి కోతలు లేకుండా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయా, చెల్లింపుల సమాచారం సందేశాల ద్వారా అందుతున్నదా అనే అంశాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వేతనాలు క్రమం తప్పకుండా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని,సందేశాలు కూడా అందుతున్నాయని కార్మికులు తెలిపారు.ఉపాధి హామీ పనిదినాలను 125 రోజులకు పెంచిన నిర్ణయంపై కార్మికుల అభిప్రాయాన్ని జిల్లా కలెక్టర్ తెలుసుకోగా,పనిదినాలు తమకు సరిపోతున్నాయని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సంతృప్తిగా ఉన్నామని వారు తెలిపారు.దీనిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉపాధి హామీ పనులు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు రైతులకు శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే విధంగా ఉండాలన్నారు. ప్రతి పనిని నాణ్యత ప్రమాణాలతో,నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు సత్వర ప్రయోజనం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పనులన్నీ పూర్తయితే వ్యవసాయ ఉత్పాదకత పెరగడంతో పాటు భూగర్భ జలాల మట్టం కూడా మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన విబీజీ రామ్‌జీ కార్యక్రమంలో భాగంగా బహుద నది నుండి తాటిగుంటపల్లి చెరువు వద్ద చేపడుతున్న సప్లై ఛానల్ జిల్లా కలెక్టర్ పూజలు చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఎల్ డివో లక్ష్మీపతి,తహసిల్దార్ పామిలేటి, జూనియర్ ఇంజనీర్ మనోహర్,ఏపీవో మురళి సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ,రైతులు,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తున్నాం

**- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.గురువారం బెంగళూరు బస్టాండులోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఆయన వినతులను స్వీకరించారు.నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వివిధ సమస్యలతో కూడిన వినతులు సమర్పించగా ఆ వినతులను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే చరవాణిలో ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం,మున్సిపల్ కార్యాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. దీనితోపాటు తన కార్యాలయంలో ప్రతి రోజు ప్రజాసమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నా మన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించ రాదన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులుగా మమ్మల్ని ఎన్నుకున్నారని,వారి సమస్యలను పరిష్కరించడం మా బాధ్యత అన్నారు.నియోజకవర్గం ప్రజలకు ఏ సమస్య ఎదురైనా తనను నేరుగా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, తెలుగుదేశం నాయకులు గంగారపు రామ్మూర్తి నాయుడు,బాలమాలి శేఖర్,చల్లా చలపతి తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లి అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపండి

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బిజెపి సీనియర్ నేత చల్లపల్లె వినతి**





**మదనపల్లె (ప్రజా సీమ) :**

భారత జాతీయ గీతం రచించబడిన మదనపల్లె ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మదనపల్లె భారత చరిత్రలో ఒక విశిష్ట స్థానం కలిగిన పట్టణమని,రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జన గణ మన జాతీయ గీతాన్ని ఆయన స్వయంగా ఆంగ్లంలోకి అనువదించి, దానికి స్వరరూపం ఇచ్చిన చారిత్రక ప్రదేశంగా మదనపల్లె ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. ఈ అపూర్వ వారసత్వం దేశానికి గర్వకారణమని, అయితే ఇంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్నప్పటికీ మదనపల్లెకు తగిన స్థాయిలో అభివృద్ధి,పర్యాటక ప్రోత్సాహం మరియు జాతీయ గుర్తింపు లభించలేదన్నారు. అందువల్ల ఈ అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.అదేవిధంగా మదనపల్లెను జాతీయ వారసత్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని,జాతీయ గీత చరిత్రను ప్రతిబింబించే స్మారక భవనం, మ్యూజియం మరియు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు.రవీంద్రనాథ్ ఠాగూర్‌కు సంబంధించిన చారిత్రక ప్రాంతాలను సంరక్షించి అభివృద్ధి చేయాలని రహదారులు,రైల్వే,పర్యాటక వసతులు మరియు ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలన్నారు.ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మదనపల్లెకు విశేష గుర్తింపు తీసుకురావాలని, దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఈ పవిత్ర ప్రాంత అభివృద్ధికి మీ నాయకత్వంలో ప్రత్యేక నిధులు కేటాయించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,బైసాని రమేష్,బండి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీకి పేరుమార్పు మహాత్ముడిని అవమానపరచడమే

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రెడ్డి సాహెబ్ ఆగ్రహం**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఉపాధి హామీ పథకం పేరుమార్పు మహాత్మా గాంధీని అవమాన పరచడమేనని,ఆయన ప్రాముఖ్యతను మరుగున పడేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ తీవ్రంగా ఆరోపించారు.మహాత్మాగాంధీ పేరుతో ఉన్న (ఎంజిఎన్ఆర్ఈజీఏ) మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ పేరు తుడిచిపెట్టి మహాత్మా గాంధీ పేరు వినిపించకుండా ఏపీలోని తిరుపతి జిల్లా,రైల్వే కోడూరు నియోజకవర్గం,ముక్కవారిపల్లిలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన వీబీజి రామ్ జీ (వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్) కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్,సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించడమని ఆయన అభివర్ణించారు.గురువారం మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేఖరుల సమావేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ పేరును తొలగించడం ద్వారా దేశప్రజల హృదయాల నుంచి,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ఆయన సిద్ధాంతాలను చెరిపివేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక ఉపాధి చట్టం నుండి గాంధీ పేరును తొలగించడం,జాతిపితకు చేసిన అవమానంగా అభివర్ణించాయి.రాజకీయ దురుద్దేశ్యంతోనే పథకం పేరును వీబీజీ రామ్ జీ (వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్)గా మార్చారని విమర్శించాయి.ఇందులో భాగంగానే పాత చట్టాన్ని రద్దు చేసి పనిదినాలను 100 నుండి కేవలం 125 రోజులకు పెంచి కొత్తచట్టాన్ని తీసుకువచ్చిన ఉపాధి కూలీలకు ఒరిగిందేమీ లేదన్నారు.కూలీలకు దక్షిణ భారతదేశంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కవిధంగా దినసరి కూలీలు ఉన్నాయన్నారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగస్వామ్యంగా వున్న ఎన్‌డీయే ప్రభుత్వంలో అతితక్కువ దినసరి కూలీ ఉండటం దురదృష్టకరమన్నారు.కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంలో పాలన వున్న టిడిపి,జనసేన పార్టీలు ఎక్కువ కూలీ తీసుకుని రావడంలో వైఫల్యం చెందారని విమర్శలు గుప్పించారు.కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని స్థితిలో జనసేన,టిడిపి ఉన్నాయని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల రేట్లను పెంచి ఆదుకోవాలన్నారు.



# మాధవరం లో వికసిత భారత్ జీ రాం జీ కార్యక్రమం ఘనంగా ప్రారంభం

**రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు**






**సిద్ధవటం (ప్రజా సీమ)**

దేశవ్యాప్తంగా ప్రారంభమైన వికసిత భారత్ జి రామ్ జి కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు మాధవరం వన్ గ్రామపంచాయతీలో, స్టేట్ నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు చేతులమీదుగా ఘనంగా ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ వెజ్ సికర్స్ అందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గా ఉన్న ఈ పథకాన్ని ఇప్పుడు వికసిత భారత్ జిరాంజీ గా పేరు మార్చడం జరిగిందని ఈ పథకంలో నూతనంగా 100 రోజుల ఉపాధి హామీని 125 రోజులకు కేంద్ర ప్రభుత్వం పెంచిందని తెలియజేశారు. ఉపాధి హామీ కూలీలు పనిచేసిన రెండు మూడు వారాలకే వారికి చెల్లింపులు అందే విధంగా ప్రభుత్వం జీవో జారీ చేసిందని దీనివల్ల ఉపాధి హామీ పనికి వస్తున్న వారి జీవన ప్రమాణం పెరగనున్నదని తెలియజేశారు. అనంతరం కోడూరు నియోజకవర్గ ముక్కవారిపల్లి లో గురువారం కేంద్రమంత్రి వర్యులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా ప్రారంభించబడిన కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రంలో అందరూ ప్రత్యక్ష ప్రసారం వీక్షించి సంతోషించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలం ఐ టీడీపీ అధ్యక్షులు పెగడ హరిప్రసాద్ , మల్లేశ్వరి, తదితరులు, ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు

# వైయస్సార్సీపి రాష్ట్ర ఐటీ విభాగం జాయింట్ సెక్రెటరీగా పొత్తపుమల్లికార్జున రెడ్డి

**రాయచోటి (ప్రజా సీమ)**



వైయస్సార్సీపి రాష్ట్ర ఐటీ విభాగం జాయింట్ సెక్రెటరీగా పొత్తపు మల్లికార్జున్ రెడ్డి ని నియమిస్తూ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు గురువారం ఆయన తెలిపారు 2009 నుంచి రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ, 2015 నుంచి వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శిగా కొనసాగుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసినట్టు తెలిపారు. తన తండ్రి కీ.శే పొత్తపు జనార్దన రెడ్డి దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి తో అత్యంత అప్తుడిగా, అనుచరుడిగా ఉండే వాడని పేర్కొన్నారు పార్టీలో నా ఉనికిని గుర్తించి పార్టీ లో పదవిని కేటాయిం చడంపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , ఎంపీ మిథున్ రెడ్డి , మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. తెలియజేశారు.

ప్రజాసీమ

# మిట్స్ యూనివర్సిటీకి మరోసారి జాతీయస్థాయిలో గుర్తింపు

- ఇండియా టుడే ఉత్తమ విద్యాసంస్థల జాబితాలో చోటు
- యూనివర్సిటీ ఛాన్సలర్ విజయభాస్కర్ చౌదరి హర్షం

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ మరో ప్రతిష్టాత్మక గౌరవాన్ని దక్కించుకుంది.దేశంలోని ప్రముఖ విద్యా సంస్థలపై నిర్వహించిన ఇండియా టుడే బెస్ట్ కాలేజెస్ -2026లో మిట్స్ విశిష్ట స్థానం సంపాదించిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సుల్లర్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రభుత్వ,ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలను కలిపి నిర్వహించిన ర్యాంకింగ్స్‌లో మిట్స్ దేశవ్యాప్తంగా 187వ ర్యాంకును సాధించగా,ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల విభాగంలో దేశవ్యాప్తంగా 155వ ర్యాంకును కైవసం చేసుకుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి గుర్తింపు మిట్స్‌లో అందిస్తున్న నాణ్యమైన విద్య, అత్యాధునిక ప్రయోగశాలలు, పరిశోధనకు ప్రాధాన్యత,పరిశ్రమలతో అను సంధా నమైన బోధన, ప్రతిభావంతులైన అధ్యాపక బృందం మరియు ఉత్తమ ప్లేస్‌మెంట్ అవకాశాలకు నిదర్శనమని తెలిపారు.ప్రస్తుతం 2026-27 విద్యా సంవత్సరానికి బీటెక్, ఎం.టెక్, బీబీఏ,బీసీఏ,ఎంబీఏ,ఎంసీఏ మరియు పీహెచ్.డి. కోర్సులలో ప్రవేశాలు కొనసాగు తున్నాయన్నారు.దీనిపై ఛాన్సులర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి స్పందిస్తూ సాంకేతిక విద్యలో మిట్స్ యూనివర్సిటీ అత్యున్నత ప్రమాణాలను అవలంబి స్తోందన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ బంగారు భవిష్యత్తును మిట్స్‌తో నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# 50 శాతం సబ్సిడీపై కందుల విత్తనాల పంపిణీ

ప్రతి రైతు సేవా కేంద్రానికి 33 ప్యాకెట్లు కేటాయింపు

కలకడ ప్రజా సీమ :

కలకడ మండల వ్యవసాయ కార్యాలయంలో 50 శాతం సబ్సిడీపై కందుల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) ఇంద్రజ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రానికి 33 ప్యాకెట్ల కందుల విత్తనాలు కేటాయించినట్లు వెల్లడించారు. ఒక్కో ప్యాకెట్‌లో 4 కిలోల విత్తనాలు ఉంటాయని, ఒక ప్యాకెట్‌తో సుమారు 2 నుంచి 2.5 ఎకరాల వరకు సాగు చేయవచ్చని వివరించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సబ్సిడీపై అందిస్తున్న నాణ్యమైన కందుల విత్తనాలను పొందాలని ఆమె సూచించారు.అర్హత కలిగిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలను సంప్రదించి అవసరమైన పత్రాలతో విత్తనాలను పొందవచ్చని తెలిపారు.వర్షాకాల సాగును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టిందని, రైతులు సకాలంలో విత్తనాలు తీసుకుని సాగు పనులు ప్రారంభించాలని ఎంఏఓ ఇంద్రజ కోరారు.




# జయకృష్ణ ను కలిసిన నరసరావుపేట సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు

నరసరావుపేట ( ప్రజా సీమ) :

దివంగత సూపర్ స్టార్ కృష్ణ మనవడు రమేష్ బాబు కుమారుడు ఘట్టమనేని జయకృష్ణ హీరో గా నటిస్తున్న మొదటి చిత్రం “ శ్రీనివాస మంగాపురం” జూలై 30 వ తేదీన విడుదల సందర్భంగా “హైదరాబాద్” లోని సారధి స్టూడియోస్ లో ఘట్టమనేని అభిమానుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హీరో జయకృష్ణ పాల్గొని తను నటించిన” శ్రీనివాస మంగాపురం” చిత్రాన్ని ఆదరించి, విజయవంతం చేయాలని అభిమానులను కోరారు. అలాగే ముసు ముందు మరిన్ని మంచి చిత్రాలలో నటించుటకు అవకాశం మరియు మీ సహాయ సహకారాలు అవసరమని తెలియజేశారు.ఈ సందర్భంగా తన తాతయ్య గారైన సూపర్ స్టార్ కృష్ణ ని తన తండ్రి రమేష్ బాబు ను గుర్తు చేసుకున్నారు. తన బాబాయ్ యూనివర్సల్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రోత్సహం, ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఘట్టమనేని అభిమానుల ఆత్మీయ సమావేశం”లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ రాష్ట్ర హీరో కృష్ణ సీనియర్ అభిమాన సంఘశీ నాయకులు జితేంద్రకుమార్, రాంబాబు, ఖాదర్ గోరి మరియు నరసరావుపేట కృష్ణ మహేష్ బాబు అభిమానుల సంఘం పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు, అబ్దుల్ సలాం , పర్వేజ్ చిష్తి , కొండలరావు, వెంకటరావు, కోటేశ్వరరావు, ఫోటో గ్రాఫర్ చిన్ని కృష్ణ, నబీబాజీ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు కొనసాగించాలి:

## కాంగ్రెస్, వామపక్షాల డిమాండ్

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

బీజేపీ ప్రభుత్వం వి.బి.జి. రామ్‌జీ పథకం పేరుతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు ఈరోజు టోల్‌గేట్ సర్కిల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గోశాల దేవి, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య, సిపిఐ రైల్వే కోడూరు కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సిపిఐ(ఎం) రాష్ట్ర ఉపాధ్యక్షులు సిగి చెన్నయ్య, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ సయ్యద్ అహ్మద్, జిల్లా నాయకులు బ్రహ్మయ్య, పుల్లంపేట యూత్ నాయకులు సిగమాల రవి, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి ఎం. జయరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య మాట్లాడుతూ, “మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేయడానికి కూడా పోలీసు యంత్రాంగం అనుమతి ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య. 2005లో సోనియా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, వలస కూలీల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాని పేరు మార్చి, నిధులు తగ్గించి, రాష్ట్ర వాటా 40 శాతం పెంచి పథకాన్ని నీరుకార్చే కుట్ర చేస్తోంది. టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం దీనికి మద్దతు ఇవ్వడం దుర్మార్గం” అని విమర్శించారు. “మంగంపేటలో ఉపాధి హామీ పథకం ప్రారంభోత్సవం అంటూ చేస్తున్నది పేదల కడుపులు కొట్టే ఉత్సవమే. వలస కూలీలు ఆనందంగా పనులు చేస్తున్న సమయంలో బీజేపీ బి.జి. రామ్‌జీ పథకం అని పేరు పెట్టి పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని ప్లాన్ చేసింది. ఈ పేరును రద్దు చేసి, మహాత్మా గాంధీ పేరును కొనసాగించి, వలస కూలీలను ఆదుకోవాలి” అని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు మరింతగా మాట్లాడుతూ, ప్రస్తుతం కూలీలకు సక్రమంగా కూలి రావడం లేదని, వేసవిలో ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదని, 600 రూపాయల కూలి, 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మహాత్మా గాంధీ ఆశయాలను కాపాడుతూ పేదల హక్కుల కోసం పోరాడతామని వ్యక్తం చేశారు.




# ప్రతి ఒక్కరికి పని గౌరవం కల్పిస్తాం

“వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ పథకం ప్రారంభం

-ప్రారంభించిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట(ప్రజా సీమ);

ప్రతి ఒక్కరికి పని కల్పించి వారికి సామాజిక గౌరవం కల్పిస్తూ వికసిత్ భారత్ లక్ష్యంతో వి బిజి రాంజీ పథకాన్ని ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశం అని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నాడు రాజంపేట మండలం తాళ్లపాక గ్రామం నందు పర్యటిస్తూ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,ఎంపీడీవో వరప్రసాద్ మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పనిముట్లకు పూజలు నిర్వహించి వి బిజి రాంజీ పనులను జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 125 రోజులు ఉపాధి పని కల్పించబడుతుందని, 15 రోజులకే కూలీలందరికీ పేమెంట్ ఇవ్వడం జరుగుతుందనీ, అధికారులు 15 రోజులకు పేమెంట్ ఇవ్వకపోతే ఆ తర్వాత జరిగే రోజులకు వారికి వడ్డీ వేసి పేమెంట్ చెల్లించాలని నిబంధనలు పక్కాగా వి బిజి రాంజి చట్టంలో తెలియజేశారు. పని కల్పించలేక పోతే నిరుద్యోగ భృతి కూడా ఈ పథకం కింద ఇస్తారని చమర్తి తెలిపారు.వేతనాల చెల్లింపులు ఆలస్యం జరిగితే తగిన పరిహారం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అంతకుముందు తాళ్లపాక గ్రామస్తులు పొలాలలోకి రహదారి,వంకలు కాలువలు పలు సమస్యలను జగన్ మోహన్ రాజు దృష్టికి తీసుకురాగా సర్వే చేయించి వాటి ద్వారా పనులు చేపట్టి ఆధునికరించాలని ఇరిగేషన్





అధికారులకు చమర్తి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో సాలయ్య,ఉద్దండం సుబ్రహ్మణ్యం ,గ్రామ అధ్యక్షులు లక్ష్మీనరసరాజు,జనార్ధన్ రాజు,మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు నాయుడు,సీనియర్ నాయకులు దాసరి కళాధర్, రైతు వీరయ్య ,సొసైటీ డైరెక్టర్ పరశురాం నాయుడు , తాళ్లపాక గ్రామస్తులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే వి.బి.జి. రామ్ జి విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

-ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజుల పని, రూ.700 కనీస వేతనం కల్పించాలి

-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపు కృష్ణప్ప డిమాండ్.

కలకడ ప్రజాసీమ:

గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం పేరు మార్పు ఖండిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలకడ లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తోపు కృష్ణప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని వి.బి.జి. రామ్ జి (ఎదీ-+ =ూవీ +) పేరుతో అమలు చేయాలని నిర్ణయించడం గ్రామీణ పేదల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపు కృష్ణప్ప ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు, నిరుపేదలు, మహిళలు ప్రధానంగా ఆధారపడే ఉపాధి హామీ పథకాన్ని కుదించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది మంది గ్రామీణ పేదలకు ఉపాధి లభించగా, ప్రస్తుతం పనిదినాలు, కూలీ రోజులు గణనీయంగా తగ్గిపోయాయని పేర్కొన్నారు.కొత్తగా తీసుకొచ్చిన వి.బి.జి. రామ్ జి విధానం వల్ల ఉపాధి కూలీలకు పని దినాలు తగ్గిపోవడంతో పాటు కూలీల ఆదాయం కూడా భారీగా తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఈ విధానం గ్రామీణ పేదల జీవన భద్రతను దెబ్బతీస్తుందని, వెంటనే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే చేపట్టాల్సిన చర్యలను ఆయన డిమాండ్ చేశారు:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని,వి.బి.జి. రామ్ జి విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం భరించే 90 శాతం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను పూర్తిగా విడుదల చేయాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను వెంటనే చెల్లించాలని రోజుకు కనీస వేతనం రూ.700 చెల్లించాలి.ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజుల ఉపాధి కల్పించాలని ఉపాధి పనులను విస్తరించి వ్యవసాయ అనుబంధ పనులను కూడా చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,సోము శేఖర్, మహమ్మద్ అలీ, వెంకటమ్మ,లలిత, శ్రీరాములు,శివయ్య తదితరులు పాల్గొన్నారు



ప్రజా సీమ

# ఎస్ఐఆర్ ప్రక్రియ గడువును పొడిగించాలి

## -గుర్రంకొండ మండల తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



గుర్రంకొండ-(ప్రజా సీమ)

గుర్రంకొండ మండల పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఓటర్లు మరియు బి ఎల్ ఓ లు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఓటర్లు తమ అవసరమైన పత్రాలను సమయానికి సమర్పించడం లోఇబ్బందులుపడుతున్నారని సమాచారాన్ని తెలియజేస్తూ మరి కొంతకాలం గడువు పొడిగించాలని కోరుతూ గురువారం గుర్రంకొండ మండల తాసిల్దార్ కు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి డిసిసి ప్రధాన కార్యదర్శి సమీరుద్దీన్ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. కొంతమంది ఓటర్లు ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాలలో ఉండటం, వృద్ధులు, దివ్యాంగులు కార్యాలయాలకు రావడంలో ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రక్రియ మరింత కష్టతరంగా మారిందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా బి ఎల్ ఓ లు కూడా తక్కువ సమయంలో ఎక్కువ మంది ఓటర్ల వివరాలను సేకరించడం, ధృవీకరించడం మరియు నమోదు చేయడం చాలా కష్టతరంగా మారిందని తెలిపారు. గ్రామాల సంఖ్య అధికంగా ఉండటం, సమయం తక్కువగా ఉండటం వల్ల పనిని పూర్తిగా, సక్రమంగా నిర్వహించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఓటర్లకు, బి ఎల్ ఓలకు తగిన సమయం కల్పించేందుకు ఎస్ ఐ ఆర్ గడువును మరికొన్ని రోజులు పొడిగించవలసిందిగా కోరడమైంది.దీనివల్ల ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లభిస్తుంది.అందువల్ల మా వినతిని పరిశీలించి సర్ గడువును పొడిగించిసహకరించవలసిందిగా ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిసిసి మైనార్టీ ఉపాధ్యక్షుడు సిదాయతుల్లా, డిసిసి మైనార్టీ జాయింట్ సెక్రెటరీ గౌస్ బాషా, ఖాజా, బాబు, జాకీర్, ఆరిఫ్ లు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనం ప్రారంభం

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి - మదనపల్లె నుంచి హాజరైన డాక్టర్ నైనారు మునిగోపాలకృష్ణ






మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ నూతన భవనాన్ని విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగిందని మదనపల్లె ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. మునిగోపాలకృష్ణ తెలిపారు.గురువారం రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి,రాష్ట్ర సెక్రటరీ జనరల్ లవకుమార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ గురు రాజారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాం నాయుడు,మదనపల్లె ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరయ్య,వాల్మీకిపురం అధ్యక్షులు శంకరలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆల్ఫ్రెడ్,ఢిల్లీ సుధాకర్ రెడ్డి,మాజీ ప్రధాన కార్య దర్శి ఢిల్లీ పూర్ణచంద్ర రావు,ఆత్మీయ విశిష్ట అతిథి ఏపీజెఎసి చైర్మన్ అమరావతి బొప్పరాజు వెంకటేశ్వర్లు హాజరయ్యారన్నారు. ఎపి రాష్ట్ర సంఘం నూతనంగా నిర్మించుకున్న సమావేశ మందిరంలో ప్రథమంగా ఆత్మీయ సదస్సును ఏర్పాటు చేశారని, ఇందులో మదనపల్లె నుండి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ ఎన్.ముని గోపాలకృష్ణను రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి కండువాతో సత్కరించి రాష్ట్ర పతాకాన్ని చేతికి అందించారని,మదనపల్లె అన్నమయ్య జిల్లా తరపన రాష్ట్ర అధ్యక్షులు,వారి సతీమణిని డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ పూలమాల పుష్పగుచ్ఛముతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరూ ఏకతాటిపైకి వచ్చి ఐకమత్యంతో సంఘీభావం తెలిపి సమస్యలపై పోరాటం చేయవలసిన అవసరం ఏర్పడిందని స్పష్టం చేశారు.పెన్షన్ అనేది సుప్రీం కోర్టు మనకు ప్రసాదించిన హక్కు అని చెప్పారు. అసోసియేట్ ప్రెసిడెంట్ గురు రాజారావు మాట్లాడుతూ పోరాడితే పోయేది బానిస సంకెళ్లేనని ప్రసంగించారు.

# వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి పథకంపై అవగాహన కార్యక్రమం

## కలకడలో కేంద్ర మంత్రి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం వీక్షణ - అవగాహన ర్యాలీ నిర్వహణ






కలకడ ప్రజాసీమ :

వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (ఎదీ-+=ూవీ + (గ్రామీణ) పథకానికి సంబంధించిన గౌరవ కేంద్ర మంత్రి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని గురువారం కలకడ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలు (=ాఖలు) మరియు గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పథకానికి సంబంధించిన ముఖ్యాంశాలను ప్రజలకు వివరించారు. గతంలో ఒక కుటుంబానికి సంవత్సరానికి 100 రోజులుగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పనిదినాలను 125 రోజులకు పెంచుతూ, పథకానికి ఎదీ-+=ూవీ + (గ్రామీణ) అనే కొత్త పేరును అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామీణ కుటుంబాలన్నీ సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.కలకడ రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో సీఎస్ఓ/ఆర్డీఓ శ్రీ నారాయణరెడ్డి, ఎంపీడీఓ భానుప్రసాద్, తహసీల్దార్ మహేశ్వరి భాయ్, ఎంఎస్‌జీఓ చక్రపాణి, ఏపీఓ సుజాత, పీడీఓ శైలజ, ఎఫ్ఏ జిలానీ, ఉపాధి హామీ శ్రామికులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొని కేంద్ర మంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.అనంతరం పథకంపై గ్రామీణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ అవకాశాలను ప్రతి అర్హ కుటుంబం వినియోగించు కోవాలని, గ్రామీణ జీవనోపాధి మెరుగుదలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు కొనసాగించాలి:

## కాంగ్రెస్, వామపక్షాల డిమాండ్



పుల్లంపేట (ప్రజా సీమ):

బీజేపీ ప్రభుత్వం వి.బి.జి. రామ్‌జీ పథకం పేరుతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు ఈరోజు టోల్‌గేట్ సర్కిల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గోశాల దేవి, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య, సిపిఐ రైల్వే కోడూరు కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సిపిఐ(ఎం) రాష్ట్ర ఉపాధ్యక్షులు సిగి చెన్నయ్య, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ సయ్యద్ అహ్మద్, జిల్లా నాయకులు బ్రహ్మయ్య, పుల్లంపేట యూత్ నాయకులు సిగమాల రవి, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి ఎం. జయరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య మాట్లాడుతూ, “మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేయడానికి కూడా పోలీసు యంత్రాంగం అనుమతి ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య. 2005లో సోనియా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, వలస కూలీల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాని పేరు మార్చి, నిధులు తగ్గించి, రాష్ట్ర వాటా 40 శాతం పెంచి పథకాన్ని నీరుకార్చే కుట్ర చేస్తోంది. టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం దీనికి మద్దతు ఇవ్వడం దుర్మార్గం” అని విమర్శించారు.“మంగంపేటలో ఉపాధి హామీ పథకం ప్రారంభోత్సవం అంటూ చేస్తున్నది పేదల కడుపులు కొట్టే ఉత్సవమే. వలస కూలీలు ఆనందంగా పనులు చేస్తున్న సమయంలో బీజేపీ బి.జి. రామ్‌జీ పథకం అని పేరు పెట్టి పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని ప్లాన్ చేసింది. ఈ పేరును రద్దు చేసి, మహాత్మా గాంధీ పేరును కొనసాగించి, వలస కూలీలను ఆదుకోవాలి” అని ఆవేదన వ్యక్తం చేశారు.నాయకులు మరింతగా మాట్లాడుతూ, ప్రస్తుతం కూలీలకు సక్రమంగా కూలి రావడం లేదని, వేసవిలో ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదని, 600 రూపాయల కూలి, 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మహాత్మా గాంధీ ఆశయాలను కాపాడుతూ పేదల హక్కుల కోసం పోరాడతామని వ్యక్తం చేశారు.

# గ్రామజ్యోతి సొసైటీ సుభద్రకు హరిత అవార్డు ప్రదానం

మదనపల్లె (ప్రజా సీమ) :

పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన హరిత మహోత్సవ కార్యక్రమంలో వాసవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రసాద్ ల్యాబ్స్ హైదరాబాదు నందు పద్మశ్రీ వనజీవి రామయ్య పేరు మీద హరిత అవార్డును ప్రధానం చేశారు.ప్రకృతి ప్రేమికుడుపర్యావరణ హితుడు,వన్యప్రాణాల రక్షకుడు వనజీవి రామయ్య గ్రామజ్యోతి సొసైటీ 2004వ సంవత్సరం నుంచి పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో సేవలందిస్తుంది.సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాలలు కళాశాలలో హాస్టల్స్ మరి వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటడంతోపాటు ప్రభుత్వ సహకారంతో మరియు గ్రామజ్యోతి సొసైటీ తరఫున మొక్కలను ప్రజలకు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణ అవగాహన కల్పిస్తుంది.ఈ సేవలను గుర్తిస్తూ గ్రామజ్యోతి సొసైటీకి ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం చేశారు.అవార్డు అందుకున్న అనంతరం సుభద్ర మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత బాధ్యతను పెంచిందని,భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణ కోసం మరింత కృషిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన మరెందరినో ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు చేసి నా సేవలను కొనసాగిస్తానని స్పష్టం చేశారు.తన సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేసిన నరేష్,వెంకట అప్పారావు (ప్రభంజనం),నిర్వాహకులు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.వజీవి రామయ్య పేరుమీద రాబోయే రోజుల్లో అనేక మొక్కలు నాటి పద్మశ్రీ అవార్డు గ్రహీత బాటలో నడుస్తామన్నారు.తనకు అన్నివిధాల సహాయ,సహకారాలు అందిస్తున్న మా కుటుంబ సభ్యులకు,వివిధ ప్రభుత్వ ఉద్యోగులకు గ్రామజ్యోతి సొసైటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.





# “వై.యస్. రాజశేఖర్ రెడ్డి” స్టీల్ ప్లాంట్

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్



కడప( ప్రజా సీమ):

కడప స్టీల్ ప్లాంట్ కు వై.యస్ . రాజశేఖర్ రెడ్డి స్టీల్ ప్లాంట్ గా నామకరణం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. మహా నేత, అపర భగీరథుడు, ప్రజల మనిషి గా వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కడపలోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై నెల 8వ తేదీన దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకుని వెంటనే కడప స్టీల్ ప్లాంట్ కు ఆయన పేరును పెట్టాలని పునరుద్ఘాటించారు. కడప ఉక్కు పరిశ్రమ వై.యస్. రాజశేఖర్ రెడ్డి చిరకాల స్వప్నంగా ఆయన తెలిపారు. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో ఉక్కు ఫ్యాక్టరీ అటకెక్కింద న్నారు. ప్రైవేటు, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నందున వై.యస్. రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడం సమంజసమేనన్నారు. జిందాల్ కంపెనీ పరిశ్రమను ఆరంభిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం గండికోట జలాశయం నుండి రెండు టీఎంసీల నీటి సౌకర్యం, 11 వందల ఎకరాల భూమి, ఉచిత అనుమతులు, అన్ని వసతులు, సదుపాయాలు ఉచితంగా, సముచితంగా కల్పిస్తున్నందున వై.యస్. రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడం సబబుగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆ మేరకు చర్యలు చేపట్టాలని కోరారు. కూటమి ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి పేరును నామకరణం చేయని పక్షంలో కూటమి ప్రభుత్వానికి ప్రజాగ్రహం ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాహుల్ గాంధీ సారథ్యంలో అధికారం చేపట్టిన వెంటనే సదరు స్టీల్ ప్లాంట్ స్థాయిని పెంచి, వై.యస్. పేరును పెడతామని స్పష్టం చేశారు . జూలై నెల మూడవ తేదీన కడప జిల్లా జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సున్నపురాళ్లపల్లెలో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు వస్తున్నారన్నారు. 16 వేల కోట్ల రూపాయలతో పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ ను జిందాల్ కంపెనీ స్టీల్ ప్లాంట్ నిర్మాణం పనులు ఆరంభిస్తుందన్నారు. ప్రణాళిక ప్రకారం గా స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తయితే, 2028 వ సంవత్సరం నాటికి కడప స్టీల్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి ప్రారంభమవుతుందని లక్ష్యంగా నిర్ణయించారన్నారు. సుమారు 11 వందల ఎకరాలలో మొదటి దశ కింద దాదాపుగా 4,500 కోట్ల రూపాయల వ్యయంతో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తున్నారన్నారు. రెండో దశ కింద 11,850 కోట్ల రూపాయలతో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను పూర్తి చేస్తారన్నారు. ఈ పరిశ్రమ లో వందల మంది యువతకు ఉపాధి కల్పిస్తారని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అయితే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింద న్నారు. రెండేళ్ల కాలంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతాయన్న నమ్మకం ప్రభుత్వంపై లేదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో సంకల్పించిన ఈ కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో మరెన్నో రాజకీయ ఒడిదుడుకులు ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో స్టీల్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే కాలాతీతమైందని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం పై దృష్టి సారించడం లేదన్నారు. కేవలం 2029 వ సంవత్సరం ఎన్నికలకు వెళ్లే ముందు కడప స్టీల్ ప్లాంటును ప్రారంభించినట్లు ప్రచారం చేసుకునే ప్రయత్నం గా కనిపిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ను గమనిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలుసుకోవాలన్నారు.

# నాయుడుపేట రెవెన్యూ కార్యాలయంలో 'కాసులు' కురిస్తేనే ఫైళ్లు కదులుతాయా..?

### కుచివాడ చెరువుల సర్వే జరిగి వారం దాటినా అందని నివేదిక.

### ఆక్రమణదారులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కయ్యారా..?

**ప్రజా సీమ ప్రతినిధి - నాయుడుపేట**




తిరుపతి జిల్లా నాయుడుపేట మండల రెవెన్యూ కార్యాలయం అవినీతికి నిలయంగా మారిందా..? సామాన్యుడి పని కావాలంటే చేతులు నలపాల్సిందేనా..? ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారా..? అంటే అవుననే సమాధానాలే బలంగా వినిపిస్తున్నాయి. నాయుడుపేట రెవెన్యూ అధికారుల తీరు పై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**సర్వే ముగిసి వారం దాటినా నిమ్మకు నీరెత్తినట్లు..**

కుచివాడ పంచాయితీ పరిధిలోని చెరువుల ఆక్రమణలపై సర్వే నిర్వహించి నేటికి వారం రోజులు గడుస్తున్నా, ఇంతవరకు ఇరిగేషన్ నీటి పారుదల శాఖకు సరైన నివేదిక అందించకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సర్వే పూర్తయిన వెంటనే నివేదిక సమర్పించాల్సి ఉండగా..రోజులు గడుస్తున్నా కాలయాపన చేయడం వెనుక పెద్ద స్కెచ్చే ఉందని ఆరోపణలు వస్తున్నాయి.

**ఆక్రమణదారులతో కుమ్మక్కు?**

క్షేత్ర స్థాయిలో చెరువుల ఆక్రమణలు నిజమేనని తేలినప్పటికీ నివేదికను తొక్కిపెట్టడం వెనుక సదరు ఆక్రమణదారులతో రెవెన్యూ అధికారులు లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ భూములను నీటి వనరులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ కొందరు అధికారులు అక్రమార్కులకు రక్షణ కవచంగా మారుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి.**

నాయుడుపేట రెవెన్యూ కార్యాలయంలో డబ్బులిస్తేనే పనులు జరుగుతాయనేది బహిరంగ రహస్యం. కుచివాడ చెరువుల సర్వే నివేదికను తక్షణమే ఇరిగేషన్ శాఖకు అందజేయాలి. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో నిర్లక్ష్యం వహించి అవినీతికి పాల్పడుతున్న అధికారుల పై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని నాయుడుపేట మండల రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి పై కుచివాడ చెరువుల నివేదిక ఆలస్యం పై సమగ్ర విచారణ జరిపి నివేదికను బహిర్గతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

# ఎస్ఐఆర్ ప్రక్రియలో అత్యంత కీలకం డిజిటైజేషన్

### - వైకాపా సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ వెల్లడి- 23వ వార్డులో ప్రజలకు అవగాహన





**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో దరఖాస్తుల డిజిటైజేషన్ అత్యంత కీలకమని,అదే ప్రక్రియ వేగవంతంగా మరియు పారదర్శకంగా జరిగితేనే అర్హులైన ప్రతి ఓటరుకి న్యాయం జరుగుతుందని మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ పేర్కొన్నారు.మదనపల్లె నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎస్.ఐ.ఆర్ అవగాహన కార్యక్రమాలను ఆయన పరిశీలించారు.గురువారం మదనపల్లె పట్టణంలోని 23వ వార్డు పరిధిలో మునిసిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు శారదా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా పార్టీ నాయకులు,బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు),కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు,పేరు చేర్పు,తొలగింపు,వివరాల సవరణ,మార్పులు, అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తు విధానాన్ని ప్రజలకు వివరించారు.ఫారాలను ఎలా నింపాలి,ఏయే పత్రాలు జతచేయాలి,ఎక్కడ సమర్పించాలి వంటి అంశాలపై ప్రత్యక్ష సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియకు గడువు మరో 12 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున దరఖాస్తుల డిజిటైజేషన్ ప్రక్రియను అత్యవసరంగా వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కోరారు.అర్హులైన ప్రతి ఓటరుకి అవకాశం కల్పించే ఉద్దేశంతో అవసరమైతే ఎస్ఐఆర్ గడువును మరింత పొడిగించాలని భారత ఎన్నికల సంఘాన్ని కోరారు.మాజీ మునిసిపల్ చైర్మన్ వి.మనుజా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైనా మదనపల్లె అవెన్యూ రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్.ఐ.ఆర్ వార్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,ప్రజలు కూడా చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే తమ దరఖాస్తులను పూర్తిచేసి సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ వి.మనుజా రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,శారదా రెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షుడు ఎన్.నవాజ్,నాయకులు యూనస్,గ్రానైట్ మహేష్,బయ్యారెడ్డి,మధు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మంజుల,అపర్ణ బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు),పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విబి జీరామ్-జీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.





**ఓబులవారిపల్లి (ప్రజా సీమ ):**

రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లె గ్రామపంచాయతీ నందు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు ఉపాధి -- స్వయం ఉపాధికి కొత్త దిశ వీబీజీ రామ్- జి పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మొదటగా వేద పండితులచే మహా కుర్ణంతో స్వాగతం పలికేరు. కేంద్ర మరియు రాష్ట్ర మంత్రులు నూతన ఉపాధి హామీ పథక కార్యక్రమనికి పూజలు చేసి, గడ్డపార, చెలంగపార లతో మట్టిని తవ్వి, ఉపాధి పనులకు శ్రీకారం చుట్టేరు. అనంతరం వేదికపై చేరుకొని ఒక్కొక్కరుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి తెలియజేశారు. వేదికపై ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ తనకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొణెదెల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి గాలేరు నగిరి లాంటి ప్రాజెక్టులు చేపట్టడానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఇంత మంచి బృహత్తర కార్యక్రమం లో భాగస్వామ్యం అయినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఉప ముఖ్య మంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఉపాధి కూలికి రు.312 పెంపు మరియు కూలీలకు 125 రోజులుగా పెంచిన కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్న నరేంద్ర మోడీ అన్నారు ఉపాధి కూలీ అని కాకుండా ఉపాధి శ్రామికుడు గా పేరు మార్చి శ్రామికులకు గౌరవం ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ (వీబీజీ రామ్ జి ) కార్యక్రమలు చేపట్టారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు (వీబీజీ రామ్ జి ) జాబ్ కార్డులు అందజేసి, (వీబీజీ రామ్ జి )సమాచార బుక్‌లెట్, కంపెండియం అఫ్ ఆర్టికల్స్ , మిషన్ పోర్టల్ లను ఆవిష్కరించారు. "ఉపాధి కల్పనే పేదరిక నిర్మూలనకు మార్గం" అనే లక్ష్యంతో కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అమలు చేస్తున్న ఈ మిషన్, గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వర్ణాంధ్ర -- వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక మైలురాయిగా నిలవనుందని, అలాగే ప్రజల సంక్షేమమే లక్ష్యం... అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం మన్నారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్నా సమస్యలు చంద్రబాబు నాయుడు తమ దృష్టికి తీసుకొచ్చారని ముఖ్యంగా మామిడి రైతులు సమస్యలు పరిష్కరించేందుకు తాము ముందు ఉంటామన్నారు విబి జి రామ్ -జి ఉపాధి హామీ పథకం ద్వారా పేదలు కడుపు నింపేందుకు 120 రోజుల నుండి 125 రోజులకు పనిధానాలను పెంచామని ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా శ్రామికులకు కల్పించడం జరిగిందని ఒకవేళ పని కల్పించలేని పక్షంలో నిరుద్యోగ భృతి ఇచ్చే విషయం కూడా తమ దృష్టిలో ఉందని అన్నారు గ్రామాల అభివృద్ధి మోడీ నేత్రుత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఎస్ పి ఎల్ సుబ్బరాయుడు రెవెన్యూ సిబ్బందితో పాటు ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు జిల్లా సూపర్ డెంట్ అఫ్ పోలీస్ (ఏ స్పీ ) యల్ సుబ్బారాయిడు ఐపీస్, ఈ సభ కార్యక్రమంలో ఎలాంటి అవంచనియాలు జరగకుండా వెయ్యి మంది పోలీస్ బాలగాలు బందొబస్ట్ ని పెట్టి సభను విజయవంతం చేసేరు. ముక్కా రూపానందరెడ్డి, అయన సతీమణి ముక్కా వరలక్ష్మి వీరి కుమారుడు ముక్క సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో సభకు వచ్చిన 50 వేలమంది ప్రజలు కు మంచినీళ్లు,, మజ్జిగ,, భోజన సౌకర్యాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో..యన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారాయణ

### సొంత నిధులతో కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందచేసిన మంత్రి కుమార్తె షరణి

### నాన్న ఆశయ సాధనలో ఒక కార్యకర్తలా అడుగులు వేస్తా..పొంగూరు షరిణి.

### నెల్లూరు గోమతి నగర్ వేదికగా 155 మంది కార్యకర్తలకు 39.80 లక్షల చెక్కుల పంపిణీ.

### ఏటా 10 కోట్లు.ఐదేళ్లలో 50 కోట్లు..నారాయణ కార్యకర్తల సంక్షేమ నిధి ప్రగతి.

**ప్రజా సీమ ప్రతినిధి - నెల్లూరు టౌన్**

నాయకుడంటే ఆర్డర్లు వేసేవాడు కాదు..ప్రజల కష్టాల్లో భాగస్వామి అయ్యేవాడని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మరోసారి నిరూపించారు. నెల్లూరు గోమతి నగర్ క్యాంప్ కార్యాలయం వేదికగా..ఇచ్చిన మాట ప్రకారం ఐదేళ్లలో ఏకంగా 50 కోట్ల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన కార్యకర్తల సంక్షేమ నిధి నుండి భారీ ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టాల్లో ఉన్నామని ఆర్థికసాయం కోరిన 155 మంది కార్యకర్తలకు 39 లక్షల 80 వేల విలువైన చెక్కులను మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరిణి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపల్ శాఖ మంత్రిగా నెల్లూరు రూపురేఖలు మార్చిన విజనరీ లీడర్ నాన్నని సామాన్య కార్యకర్తకు సైతం ఆయన తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. నెల్లూరు అభివృద్ధి నాన్న శ్వాస - కార్యకర్తల సంక్షాన్నగ ధ్యాస అని చెప్పారు. నాన్న ఆశయ సాధనలో తాను కూడా ఒక కార్యకర్తలా అడుగులు వేస్తానన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ..నెల్లూరు నగర నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన 155 మంది కార్యకర్తలకు 39 లక్షల 80 వేల ఆర్థిక సహాయాన్ని నారాయణ కుమార్తె షరిణి చేతుల మీదుగా పంపిణీ చేసారని తెలిపారు. ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా..కార్యకర్తల సంక్షేమం కోసం తన సొంత కుటుంబ సంపాదన నుండి ప్రతి ఏటా 10 కోట్లు కేటాయిస్తానని ఇచ్చిన మాట ప్రకారం నారాయణ ఈ నిధులను అందిస్తున్నారన్నారు. పోలింగ్ ముగిసినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం 802 మంది కార్యకర్తలకు నేరుగా చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం అందజేయడం విశేషం అని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా కార్యకర్తల పిల్లల చదువులకు, వైద్య ఖర్చులకు, కుటుంబ శుభ, అశుభ కార్యాలకు నారాయణ కుటుంబం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక.అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల.మధు, కార్పొరేటర్ రామకృష్ణ, స్థానిక టిడిపి నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# శ్రీవారిని దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**ప్రజా సీమ : తిరుమల.**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. విమానాశ్రయంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ సభ్యులు, రాష్ట్ర జాయినింగ్ కమిటీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ ఘనంగా స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.అనంతరం రైల్వే కోడూరులో నిర్వహించిన జాతీయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేయగా, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, డా. పసుపులేటి హరిప్రసాద్ ఆయనతో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ . రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం శ్రీవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసీమ

# కష్టానికి ఫలితం..ఈఏపీ సెట్‌లో శ్రీ శివాని విద్యార్థుల మెరిసిన ప్రతిభ

**ప్రజా సీమ ప్రతినిధి - గూడూరు టౌన్**

ఇంజనీరింగ్ ,అగ్రికల్చర్ ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నందు గూడూరు శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ నందు అభినందన సభ ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర స్థాయిలో తనుష - 7325, కైలాసం.చంద్రలేఖ - 18928, సజన - 20179, మానస - 22735, సంజన - 25533, నారాయణ - 28031, రెచెల్ కీర్తన - 29539.. ర్యాంకులతో పాటు, ఎస్వీయూ పరిధిలో 2447, 5286, 6358, 6513, 697, 7017, 7029, 7425, 7433, 7493, 7855, 7936 ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగరవేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు...




# అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

## తొలి బృందానికి చందర్‌కోట్ వద్ద స్వాగతం

**శ్రీనగర్,జూలై 2 ప్రజా సీమ :**

:హిమాలయాల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ హిమలింగ దర్శన యాత్ర ప్రారంభమైంది. క్షేత్ర దర్శనానికి బాల్తాల్ రూట్ లో వెళ్తున్న భక్తుల తొలి బృందానికి జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న చందర్‌కోట్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాంబన్ జిల్లా యంత్రాంగం, సివిల్ సొసైటీ సభ్యులు, వివిధ సంస్థలు భక్తులకు ఆత్మీయ ఆతిథ్యంతో స్వాగతం పలికాయి. అంతకుముందు, జమ్మూలోని భగవతీ నగర్ బేస్ క్యాంప్ నుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ వార్షిక యాత్ర కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. భక్తులను స్వాగతించిన వారిలో డీఐజీ సర్గూన్ శుక్లా, రాంబన్ డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ అలియాస్ ఖాన్, ఎస్ఎస్పీ అరుణ్ గుప్తా, ట్రాఫిక్ ఎస్ఎస్పీ రాజా ఆదిల్ హమీద్ సహా పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. తర్వాత, భక్తులు బస చేసే మొదటి ప్రధాన కేంద్రం చందర్‌కోట్. ఈ పవిత్ర యాత్ర సాఫీగా, సురక్షితంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టింది. చందర్‌కోట్ లంగర్ సైట్ వద్ద భక్తులకు అవసరమైన వసతులు, భోజన సదుపాయాలను సిద్ధం చేశారు. పోలీస్, ఆర్మీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ , ట్రాఫిక్ పోలీస్, ఆరోగ్య శాఖ, ÷ూఆఖీఈ,్ణ ÷ర్ అండ్ ఎమ్జ్ణ÷న్సీ సర్వీసెస్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

# నేడు కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం

**కర్నూలు,జులై 2జూలై 2 ప్రజా సీమ :**

రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. అందులో భాగంగానే ఈ నెల 3వ తేదీన కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్‌పై వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ బిడ్డ అని పేరు చెప్పుకున్న జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతానికి ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో తెదేపా జెండా ఇంకా 30 ఏళ్లు ఎగురుతూనే ఉంటుందని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో కేవలం తెదేపా పాలనలో అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్ల పండగ కొనసాగుతుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పింఛన్లను అందజేశామన్నారు.

# 14 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా అందించాలి

- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,
- సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

**ఏలూరు, జూలై 2 ప్రజా సీమ :**

ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం చేయడంతో పాటు,రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య(ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యూ)ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో పేద,మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోగా కూటమి ప్రభుత్వం ఉన్న రేషన్ కార్డులను తొలగిస్తుందని ఆరోపించారు. చాలీ చాలని వేతనాలతో జీవిస్తున్న పేద ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడం వల్ల పౌష్టికాహార లోపానికి గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రంలోని గత ఎల్డీఎఫ్ ప్రభుత్వం 18 రకాల నిత్యావసర వస్తువులను పేద ప్రజలకు అందించేదని గుర్తు చేశారు. తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, 14 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తాము అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు తగ్గించలేదని ఎద్దేవా చేశారు.ధరల పెరుగుదలను నియంత్రించటంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు,స్కూల్ ఫీజులు పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు నిరంతరం పెరుగుతున్న కారణం చేత నిత్యావసర సరుకుల ధరలు కూడా విపరీతంగా పెరగడం వల్ల పేద ప్రజలు, ముఖ్యంగా మహిళలు సరైన పోషకాహారాన్ని తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల 50శాతం మంది మహిళలు రక్తహీనతతో, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని,పౌష్టికాహారం అందక దేశవ్యాప్తంగా లక్షలాది మంది పసి పిల్లలు మృతి చెందుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారని ప్రజల ఆహార భద్రతను,జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు బియ్యంతో పాటు,కంది పప్పు, మంచినూనె, మొక్కజొన్నలు, చక్కెర, కారం, పసుపు, జీలకర్ర, పామాయిల్, కొబ్బరి నూనె,ఆవాలు,జొన్నలు,పల్లీలు,సబ్బులు కలిపి 14 రకాల నిత్యావసర సరుకులు రేషన్ షాపుల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గ్రామాలను ఆర్థిక శక్తి కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ఈ పథకం

**ప్రజా సీమ : తిరుపతి, కలెక్టరేట్.**

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాలను ఆర్థిక శక్తి కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ఈ పథకం లక్ష్యమన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించేందుకు 2006లో ప్రారంభమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల పెంపు, వలసల నియంత్రణలో కీలక పాత్ర పోషించిందన్నారు. అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో దేశంలోనే తొలి ఉపాధి హామీ జాబ్ కార్డు అందజేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశానికి దిశానిర్దేశం చేసిందని గుర్తు చేశారు. కాలక్రమేణా కొన్ని ప్రాంతాల్లో పథకం అమలులో లోపాలు, నకిలీ జాబ్ కార్డులు, అక్రమ చెల్లింపులు, ప్రయోజనం లేని పనుల నిర్వహణ వంటి సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆధార్ అనుసంధానం, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ), శాటిలైట్ జియో ట్యాగింగ్ వంటి సాంకేతిక సంస్కరణలను ప్రవేశపెట్టి పారదర్శకతను పెంచిందన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది నకిలీ కార్డులను తొలగించడంతో పాటు, కార్మికుల ఖాతాల్లో నేరుగా వేతనాలు జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి మరింత వేగం తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కొత్త సంస్కరణాత్మక కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, ఇది గ్రామాలను కేవలం ఉపాధి కేంద్రాలుగానే కాకుండా అభివృద్ధి కేంద్రాలుగా మార్చే దిశగా రూపొందించబడిందన్నారు.



ఉపాధి, గ్రామీణ మౌలిక సదుపాయాలు, నీటి భద్రత, రైతులుయువతస్వయం సహాయక సంఘాల ఆదాయ వృద్ధి అనే నాలుగు ప్రధాన స్తంభాలపై ఈ కార్యక్రమం ఆధారపడిందని వివరించారు. ఈ పథకం ద్వారా బస్ షెల్టర్లు, పంచాయతీ భవనాలు, తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, సోలార్ వీధి దీపాలు వంటి అనేక మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవకాశం కల్పించబడిందన్నారు. అలాగే చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌లు, వాటర్‌షెడ్ అభివృద్ధి, నీటి సంరక్షణ పనులకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు, యువత ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో గోదాములు, కోల్డ్ స్టోరేజ్‌లు, పాల సేకరణ కేంద్రాలు, కమ్యూనిటీ వేర్‌హౌస్‌లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, వ్యర్థాలను సంపదగా మార్చే రీసైక్లింగ్ యూనిట్లు వంటి 300కుపైగా పనులను పథకంలో చేర్చినట్లు వెల్లడించారు. రాష్ట్రాల భాగస్వామ్యాన్ని





పెంచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నిధుల భాగస్వామ్య విధానాన్ని ప్రవేశపెట్టిందని, దీనివల్ల బాధ్యత, జవాబుదారీతనం, పారదర్శకత మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గత రెండేళ్లలో మన్రేగా, స్వయం సహాయక సంఘాల బలోపేతం, గ్రామీణ రోడ్లు, వాటర్‌షెడ్ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి పథకాల ద్వారా వేల కోట్ల రూపాయల నిధులు లభించాయని తెలిపారు. గ్రామాలు భారతదేశ అభివృద్ధికి మూలస్థంభాలని పేర్కొన్న మంత్రి, గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసి అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని ఆర్థిక శక్తి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, శ్రామికులు భాగస్వాములు కావాలని కోరారు. "పల్లె వెలుగే దేశ వెలుగు. పల్లె బలపడితేనే పట్టణాలపై ఒత్తిడి తగ్గుతుందని, గ్రామాభివృద్ధే దేశాభివృద్ధికి పునాది" అని పేర్కొంటూ మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

# జూలై నెలలో శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయం మరియు అనుబంధ ఆలయాలలో జూలై నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.**

**శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో....**

**ప్రజా సీమ : తిరుచానూరు.**

- జూలై 03, 10, 17, 24, 31వ తేదీలలో శుక్రవారం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు తిరుచ్చిపై అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీ బలరామ కృష్ణ స్వామి వారి ఆలయంలో ..- జూలై 12న రోహిణి నక్షత్రం సందర్భంగా శ్రీ కృష్ణ స్వామివారికి సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది.

**శ్రీ సుందరరాజ స్వామి ఆలయంలో..**

- జూలై 5 నుండి 7వ తేదీ వరకు శ్రీ సుందరరాజస్వామివారి అవతారోత్సవాలు.
- జూలై 29న ఉత్తర భద్ర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు స్వామివారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి అనుగ్రహించనున్నారు.

**శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో...**

- జూలై 17న దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం సందర్భంగా సాయంత్రం 5 గంటలకు స్వామివారు తిరుచ్చిపై భక్తులకు





దర్శనమివ్వనున్నారు.- జూలై 20న హస్త నక్షత్రం సందర్భంగా సాయంత్రం 5 గంటలకు స్వామివారు తిరుచ్చిపై భక్తులను కటాక్షించనున్నారు.





**తిరుచానూరు శ్రీనివాస ఆలయం...**

ఆగస్టు 4, 11, 18, 25వ తేదీలలో వేంకటేశ్వరస్వామివారి మూలవర్లకు అభిషేకం. అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో.... - జూలై 7న ఉదయం 8 గంటలకు అష్టదళ పాదపద్మారాధన సేవ. - జూలై 8న ఉదయం 8 గంటలకు అష్టోత్తరశత కలశాభిషేకం. - జూలై 17, 24, 31వ తేదీలలో శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు వస్త్రలంకారణ సేవ, అభిషేకం. - జూలై 30వ తేదీ పుష్పయాగం. - జూలై 5, 12, 19, 26వ తేదీలలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి ఉదయం 8.15 గంటలకు అభిషేకం.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంకై ఈనెల 7న విజయవాడలో భారీ ధర్నా

**ఏలూరు,జూలై 2 ప్రజా సీమ :**

పురపాలక, నగరపాలక సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జులై 7వ తేదీన విజయవాడలో జరుగు ధర్నా కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థలో పని చేస్తున్న ఉద్యోగ, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొనాలని ఏఐటియుసి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక ఆర్ఆర్ పేట వద్ద మస్తరు సమయంలో ఏఐటీయూసీ అనుబంధ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ లో శ్రీనివాస్ డాంగే మాట్లాడారు. మరణించిన లేదా ఉద్యోగ విరమణ పొందిన మున్సిపల్ కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకాలు కల్పించాలని డాంగే కోరారు. 11వ పిఆర్సి బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్సి కమిటీని నియమించాలని, 30శాతం ఐ ఆర్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగ సిబ్బందికి బకాయి పడ్డ సరెండర్ లీవులు మరియు డిఏలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందిని మరియు ఎన్ఎంఆర్ లను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈనెల 7 మంగళవారం నాడు విజయవాడలో జరుగు ధర్నాకు ఉద్యోగ, సిబ్బంది మరియు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, యూనియన్ కార్యకర్తలు సిహెచ్ అప్పారావు, ఎస్ వెంకన్న, జి రవి, ఎన్ శ్రీనివాసరావు, కే సాయి, కే బాలకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు థియేటర్లలోకి నాగబంధం మూవీ
## హిందీ వర్షన్‌కు బై వన్ గెట్ 2 ఆఫర్




పౌరాణిక అంశాలు, ఫాంటసీ అడ్వెంచర్, థ్రిల్లింగ్ కథాంశంతో తెరకెక్కిన 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' సినిమా జులై 3న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు అభిషేక్ నామా రూపొందించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటించారు. విడుదలకు ముందే ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడగా, ఇప్పుడు మేకర్స్ మరో ప్రత్యేక నిర్ణయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. సినిమా విడుదల రోజునే ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించేందుకు చిత్ర బృందం 'బై వన్ గెట్ వన్' ఆఫర్‌ను ప్రకటించింది. ఒక టికెట్ కొనుగోలు చేస్తే మరో టికెట్ ఉచితంగా అందించే ఈ స్కీమ్‌ను తొలి రోజు నుంచే అమలు చేస్తున్నారు. ఇటీవల బాలీవుడ్ సినిమాల్లో ఇలాంటి ప్రమోషనల్ ఆఫర్లు ఎక్కువగా కనిపిస్తుండగా, ఇప్పుడు తెలుగు సినిమాల్లో కూడా ఈ తరహా మార్కెటింగ్ వ్యూహాలు చోటుచేసుకోవడం ఆసక్తికరంగా మారింది. అయితే, ఈ ఆఫర్ కేవలం హిందీ వెర్షన్‌కు మాత్రమే వర్తిస్తుందని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు లేదా ఇతర భాషల వెర్షన్లకు ఈ సదుపాయం ఉండదు. 'నాగబంధం'ను అత్యంత భారీ నిర్మాణ విలువలతో రూపొందించారు. పౌరాణిక కథాంశానికి ఆధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దినట్లు మేకర్స్ చెబుతున్నారు. ఫాంటసీ ప్రపంచం, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనున్నాయని ప్రచార చిత్రాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అడ్వెంచర్ అంశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రంలో సీనియర్ నటులు జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ, దక్ష నగర్కర్, రిషభ్ సాహ్నీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథలో ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు అభిషేక్ నామా రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. నాగబంధం' సినిమా కాదు... ఓ అనుభవం అన్నారు విరాట్‌కర్ణ. ఆయన కథానాయకుడిగా... అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కిన సినిమానే 'నాగబంధం'. ఓ నటుడిగా అందరి హృదయాల్లో స్థానం సంపాదించాలని ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేశా. ఇంత పెద్ద సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడికి రుణపడి ఉంటా. ఇందులో ప్రతిదీ ఓ అద్భుతంలా ఉంటుంది. మన భారతీయ సంస్కృతి, వారసత్వానికి జరిగే ఓ వేడుకలాంటి సినిమా ఇది అన్నారు. నిర్మాత డి.సురేశ్‌బాబు మాట్లాడుతూ అందరూ ప్రాణం పెట్టి చేసిన ఖరీదైన సినిమా ఇది. పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'మన సంస్కృతి, మన మూలాల్ని ఆవిష్కరిస్తూ, సనాతన ధర్మం గురించి గొప్ప సందేశమిస్తుందీ చిత్రం. ప్రేక్షకులకు ఓ ప్రత్యేకమైన అనుభవాన్ని పంచేలా భారీ హంగులతో తెరకెక్కించాం' అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ 'ప్రతి పది నిమిషాలకు ఓ కొత్త ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరించే చిత్రమిది. విజువల్ వండర్‌గా అందరి హృదయాల్ని గెలుస్తుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రబృందం పాల్గొంది.

# జైలర్-2 షూటింగ్ పూర్తి
## ప్రత్యేక పాత్రలో హృత్రిక రోషన్

మాఫియా, ప్రతీకార నేపథ్యం, కుటుంబ అంశాల మేళవింపుగా రూపొంది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రం 'జైలర్'. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. తాజాగా 'జైలర్ 2' షూటింగ్ పూర్తయినట్లు టీమ్ తెలిపింది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని వెల్లడించింది. నిజానికి ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది ఏప్రిల్‌లోనే పూర్తయింది. కానీ, నెల్సన్ ఈ కథలో మరికొన్ని కొత్త సన్నివేశాలు యాడ్ చేసి 25 రోజుల పాటు మళ్లీ షూటింగ్ నిర్వహించారు. తాజాగా అవి కూడా పూర్తయినట్లు చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రంలో హృతిక్ రోషన్ అతిథి పాత్రలో నటిస్తున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఆయన చెన్నై రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఈ 25 రోజుల షెడ్యూల్‌లో ఆయనకు సంబంధించిన సన్నివేశాలనే చిత్రీకరించారని సమాచారం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుందని గతంలో శివరాజ్ కుమార్ తెలిపారు.

# దసరాకు విడుదల కానున్న విశ్వంభర
## సన్నాహాలు చేస్తోన్న చిత్రబృందం




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'విశ్వంభర' విడుదలపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చేసినట్లు తెలుస్తుంది. ఈ భారీ బ్జడెట్ విజువల్ వండర్ సినిమాను రాబోయే దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహలు చేస్తుంది. చిరంజీవి ఎపిక్ ఫాంటసీ 'విశ్వంభర' దసరా పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తోంది అంటూ పలువురు మీడియా, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టడంతో దసరా రాబోతుండటం పక్కా అని తెలుస్తుంది. బ్లాక్‌బస్టర్ హిట్ 'బింబిసార' చిత్ర దర్శకుడు వశిష్ట ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. గతంలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయినప్పటికీ, అత్యుత్తమ అవుట్‌పుట్ కోసం భారీ విజువల్ ఎఫెక్ట్స్ మరియు గ్రాఫిక్స్ పనులపై చిత్రయూనిట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. 'అంజి', 'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రాల తర్వాత చిరంజీవి నుండి వస్తున్న పూర్తి స్థాయి సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

# 10న వస్తున్న లఖిల్ లెనిన్
## - గ్యాప్ తరవాత విజయం కోసం ఎదురుచూపు



'లెనిన్'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు అఖిల్. మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జులై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాను మూడేళ్ల విరామం తీసుకోవడానికి గల కారణాన్ని అఖిల్ వివరించారు. ఏజెంట్' సినిమా విడుదలైన మూడు నెలలకు నేను ప్రమాదవశాత్తు బాత్రూంలో పడ్డాను. గాజు ముక్కలు నా చేతికి బలంగా గుచ్చుకున్నాయి. ఎడమ చేతి వేళ్లకు రెండు శస్త్రచికిత్సలు జరిగాయి. 48 కుట్లు పడ్డాయి. 8 నెలల పాటు బరువులు ఎత్తలేకపోయాను. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి 16 నెలలు పట్టింది. మూడేళ్ల విరామం తీసుకున్నందుకు నా అభిమానులు నాపై కోపంగా ఉన్నారు. ఇలా మరోసారి జరగదని వాళ్లకు నేను హామీ ఇస్తున్నాను అని అఖిల్ చెప్పారు. లెనిన్ చిత్రం గురించి మాట్లాడుతూ.. కథ వినగానే కొత్త అనుభూతి కలిగిందన్నారు. పాత్రల్లోని విభిన్న కోణాలు ఆశ్చర్యపరిచాయని తెలిపారు. ఇలాంటి కథే కాదు.. ఈ అంశంమీద ఒక్క సినిమా కూడా రాలేదని పేర్కొన్నారు. అందుకే ఇలాంటి సినిమాతోనే కమ్‌బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

# ధృవ్ విక్రమ్‌తో మైత్రీ మూవీస్ చిత్రం ప్రారంభం




ఇటీవల బైసన్‌తో మెప్పించిన కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కుమారుడు, యువ సంచలనం ధ్రువ్ విక్రమ్ కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఒక సరికొత్త చిత్రాన్ని ప్రకటించింది. ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లో నాలుగో సినిమాగా వర్కింగ్ టైటిల్స్‌తో రూపొందుతున్న ఈ భారీ చిత్రం చెన్నైలో చిత్ర యూనిట్ సభ్యులు, పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లోనే ఇప్పటివరకు రాని ఒక డిఫరెంట్ జోనర్‌లో, అవుట్ అండ్ అవుట్ పక్కా కమర్షియల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని మలిచేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు డైరెక్టర్ కరణ్ ఎ. కుమార్ దర్శకత్వం వహిస్తుండగా, ఆయనతో పాటు రైటర్ శబీ సంయుక్తంగా ఈ చిత్రానికి స్క్రిప్ట్‌ను మరియు డైలాగ్స్‌ను అందిస్తున్నారు. కేవలం కథానాయకుడి పాత్రే కాకుండా సినిమాలో మిగిలిన పాత్రలు కూడా చాలా బలంగా ఉంటాయని, ఈ నేపథ్యంలోనే చిత్రంలో కీలక పాత్రల కోసం ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ మరియు యాక్టర్ సాయి దీనలను ఎంపిక చేసినట్లు చిత్రబృందం వెల్లడించింది. విక్కీ సినిమాటోగ్రాఫర్‌గా విజువల్స్ అందిస్తుండగా, చియాన్ ఎడిటర్‌గా, జి.ఎమ్. శేఖర్ ప్రొడక్షన్ డిజైనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇందులో హై-వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్ డిజైన్ చేయడం కోసం ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్ వి.ఎమ్. మోర్‌ను రంగంలోకి దించారు. ఈ పూజా కార్యక్రమాలతోనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు కూడా శరవేగంగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో ఈ సినిమాకు సంబంధించిన మరో తారాగణం వివరాలను కూడా మేకర్స్ అధికారికంగా వెల్లడిస్తారని సమాచారం.

# సెన్సార్ నుంచి బటయపడని జననాయగన్




కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'జననాయగన్' రిలీజ్ చుట్టూ ఇండస్ట్రీలో సరికొత్త చర్చ నడుస్తోంది. గత 7 నెలలుగా ఈ చిత్రం సెన్సార్ వివాదాలు, కోర్టు కేసుల కారణంగా వాయిదా పడుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం సెన్సార్ బోర్డు నుండి 'ఎ సర్టిఫికెట్ పొందే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే వారం రోజుల్లోగా ఈ తుది సర్టిఫికేషన్ పక్రియ పూర్తి కానుందని ఆ వెంటనే హిందీ, తెలుగు వెర్షన్ల సెన్సార్ ఫార్మాలిటీస్‌ను కూడా పూర్తి చేసేందుకు చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తోంది. సెన్సార్ సమస్యలు వీడుతుండటంతో మేకర్స్ ఈ సినిమాను జూలై 16 లేదా జూలై 23న థియేటర్లలోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఇప్పటికే ఈ విండోలో పలు క్రేజీ చిత్రాలు తమ విడుదల తేదీలను ప్రకటించాయి. జూలై 17న 'అన్బే దయానా', జూలై 23న 'మకుటం', 'ఇమ్మోర్టల్', అలాగే జూలై 31న 'డిసి', 'సిగ్మా' వంటి చిత్రాలు లైన్లో ఉన్నాయి. ఇప్పుడు ఒకవేళ దళపతి విజయ్ రేసులోకి వస్తే ఇప్పటికే ప్రమోషన్లు మొదలుపెట్టిన ఆయా చిత్రాల కలెక్షన్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. అయితే సెన్సార్ ఎ సర్టిఫికెట్ ఇస్తే చిన్న పిల్లలు ఈ సినిమా చూసేందుకు అనుమతించరు. తమ హీరో సినిమాను కావాలనే ఇబ్బందులు పెడుతున్నారని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ దళపతి చివరి చిత్రం కావడంతో ఈ సినిమా ఎప్పుడు వచ్చినా థియేటర్ల వద్ద జాతర ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma